అష్టావధాని జ

ప్రచురింపఁబడుచు

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 13 | 1921 సం॥ జనవరి నెల. | సంచిక 1

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ంబరు.

యూలుపేట.

రావుగారు, మర్చెంటు, బెజవాడ

మూడి కృష్ణస్వామి నాయుడుగారు, కాగింకోట.

6 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.

7 కుంచావఝ్ఝుల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.

8 గూడూరు వీరసాంబశివరావు ప్రకాశపాండ్యాగారు, మాచెకొండూరు.

9 కందుకూరు లక్ష్మీప్రసాదరావుబహద్దూరుజమీందారుగారు, ఊళ్లం

సహాయులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.

2 చింతలపాటి యజ్ఞయ్య రు, మర్చెంటు, బెజవాడ.

3 జూలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.

4 నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.

5 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్లూరు సీమరు.

6 వావిళ్ల వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.

7 పంచాయతి సంఘమువారు, పిడుగురాళ్ల,

8 ఏలేశ్వరం వెంకటరత్నంగారు, మర్చెంటు, బెజవాడ.

9 ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు బెజవాడ.

10 పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.

11 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం దుగ్గిరాల.

12 పిల్లలమఱ్ఱి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.

13 కారుమూరు హనుమయ్యగారు, నర్సారావుపేట.

14 రాచకొండ వెంకటరామయ్యగారు మర్చెంటు, వినుకొండ.

15 మిదప కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి.

16 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, కానుమూరు.

17 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజర్లంపాడు.

81 నోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసు సబు యిన్స్పెక్టరు, పిడుగురాళ్ల

19 నారపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తమ్మవరం.

20 దేమె రాజారాంబాబుగారు ఇనాందారు, దోమకొండ.

అభినవసరస్వతి

జ్ఞానపాదము
రౌద్రి సం॥ పౌషమాసము. సంచిక ౧

స్వవిషయము.

చదువరులారా!

అభినవసరస్వతి కీనెలలోనే పదుమూఁడవయేఁడు ప్రారంభమైనది. తరువాత నూఱేండ్లయాయుస్సుమాట యేమగునోకాని ప్రకృతము దినగండములతోఁ బెంపొందుచు వచ్చుచున్నది. దీనిని బెంచుటకై యొకసంఘ మేర్పడియుండలేదు. ఒకరు పట్టినభారముగలవారు లేరు. ఒక ముద్రాక్షరశాల లేదు. సనాతనధర్మాభిమానులకును సంస్కృతాంధ్రభాషాభిమానులకును దప్పఁ దక్కటివారికి దీనిపై నసూయ గూడ మెండు. చేతనైనంతవఱకు దీనియభివృద్ధి కడ్డుగలిగించువారు కూడఁ గలరు. పురాకృతదుష్కృతవిశేషముననో సుకృతవిశేషముననో పూర్వాచారపరాయణుఁడను బుట్టుదరిద్రుఁడను నగు నాయింటఁ బుట్టినది. శ్రీమంతులబిడ్డవలెఁ బదిగంటలకే పాయసాపూపాదులు భక్షింపఁజాలకున్నను మూఁడుగంటలకో నాలుగుగంటలకో యింత ముతకయన్నముదిని ముతకబట్ట కట్టుచున్నది. పల్లెనాఁటివారి కింతకంటె భాగ్యమెక్కడినుండివచ్చును. కాని జన్మసార్థకతకు శీలముగాని ప్రధానము భాగ్యముగాదు. అది చెడకుండఁ గాపాడుకొనుచున్న నాయువున్నంతకాల మింతో యింతో యన్నము దొరకకపోదు. "లక్షాధికారియైన లవణమన్నమె కాని మెఱుఁగుబంగారంబు మ్రింగఁబోఁడు. పెట్టెడా పట్టెఁడన్నము పృథివిలోన మనలఁబుట్టించినట్టి యవ్వనజభవుఁడు" అను పద్యపాదము పెద్దలకుఁ దార్కాణము. కావున సత్యశీలాదులే దీనికిఁ గావలసినవి. శ్రుతిస్మృతిపురాణాదులే ప్రమాణము. మనుపరాశరయాజ్ఞవల్క్యాదిమహర్షులే మాకు మార్గదర్శకులు. శంకరరామానుజాదిమతములే యనుసరణీయములు. నవీనమతాచారములతోఁగాని భాషాంతరగ్రంథములతోఁగాని దయానందరామమోహనాది నూతనసంస్క-

ర్తలతోఁగాని మాకుఁ బనిలేదు. మాధర్మను మాకుఁదగినవారెవ్వరో మ మ్మాదరింపకపోరు. అ యున్నారు. మొదటినుండియు నీపత్రిక మతగురువుల క నుండుచుండుట మీ రెఱుంగనిది కాదు. ధర్మతత్పరులగు జమీం లును బోషింప మొదలిడిరి. మఱికొంతమంది శ్రీమంతులకును మాన యముగుచున్నది. ఈమాత్రము మీరుచూపెడియాదరమే మాకు బదివేలు. ఇట్టి దీనదశయందున్న పత్రికయగుటచేతనే మీకు కొకప్పుడ సకాలమున కందఁజేయలేకపోవుచున్నాను. కాశీగయాది పుణ్యక్షేత్ర ములకరిగి కాలహరణము గావించుచున్నాను.

కాశీయాత్రాసమయముననే కార్తికమాసము మొదలంతవఱ కును సకాలమునకు మీకుఁ బత్రిక పంపలేనైతిని, ఏయాత్రనే చేయు చుందుఁగాక. యేనని పెడిగ్రంథ మనుపుచునేయుందును. గాని ముద్రా పకులకు మోమోటము లేదు. ముందరనుండినఁగాని పనిచేయరు ఆడఁ బాడ మద్దెలగొట్ట నేనొక్కఁడను. మొదటినుండియు నీవిషయ మున నాకుఁ గొంత చేదోడుగానుండిన మా జానపాటి పురుషోత్త ముఁడు పత్నిని మాతను గోల్పోయి పరిక్రమము బెజవాడలో నుండు చున్నవాఁడు. కావున నీవైనయీాలస్యమునకు క్షమించి యథాపూర్వ మైన యాదరముతో మఱికొంతకాల మీమాసపత్రికను మనుపుచుండు టకై మాచందాదారులందఱును మఱిమఱిఁ బ్రార్థితులు. ఆశ్వయుజ శుద్ధద్వితీయ నవిముక్తక్షేత్రయాత్రా కుతూహలమున నస్మద్గృహం బునుండి బయలువెడలి మాఘశుద్ధద్వితీయ మరలఁ బ్రవేశించి యిట్లు చాతుర్మాస్యదీక్ష చేసినందులకు క్షమింపఁ గాంక్షితులు.

దివాకర్ల తిరుపతిశాస్త్రిగారిజీవితము

మిత్రులారా!

మార్గశీర్ష మాసపత్రికయందు దివాకర్ల తిరుపతిశాస్త్రిగారి నిర్యాణమను శీర్షికతో

ధరణి జలప్రవాహమునఁ దద్దమునుంగఁగ లేదు, చుక్కలం
బరముననుండియున్నయవి, భానువిధు ల్గతిదప్పలేదిఁకన్,
హరహర! యేమి కాలగతి, యక్కట! యెట్టి విపద్దశాప్తి, మా
తిరుపతిశాస్త్రి పోయెనఁట దేవసదస్సు నలంకరింపఁగన్,

మొదలగు ౩౦ పద్యములతో విలాపమాచరించుటయుఁ దుదకు నాకు నేన యుపశాంతి చెప్పుకొనుటయుఁ జూచియుంటిరి. జగత్ప్రఖ్యాతచరిత్రుఁడగుటవలనఁ బెక్కండ్రికీయన యెవ్వరైనదియుఁ దెలిసియే యున్నది. తెలియని యల్పసంఖ్యాకులను నాయంతరాత్మను సంతృప్తిపఱచు నిమిత్త మేతచ్చరిత్ర యొకకొంత వ్రాయఁబూనితి. గతమాసమునఁ బ్రకటించిన నిర్యాణపద్యములలోఁ దద్గుణగణములఁ దలఁచుకొని చేసిన విలాపమే యుండుటవలనఁ జదువరుల కాయనచరిత్ర విపులముగాఁ దెలియకుండుటయే కాక తదుదాహృతాంశము లామూలాగ్రముగఁ దెలిసికొనఁ గుతూహలముగూడ నంకురించెను. కావునఁ దత్పద్యంబులనే యొకొక్కటియెత్తి వ్యాఖ్యానప్రాయముగా నక్కవిచరిత్ర మొక్కింత తెలియఁబఱచుట యుక్తమైయున్నయది. చరిత్రకుఁ బ్రథమము కులగోత్రాదివివరణ మత్యావశ్యకము. అయ్యది నేన ప్రత్యేకించి చేయక తత్ప్రణీతంబులగు పద్యంబుల రెం డుదాహరించుచుంటిఁ గావున నయ్యవి పఠించి యాయన నివాసము మున్నగునవి గ్రహించుఁడు.

దేవీభాగవత ప్రథమస్కంధము

సీ॥ సతతాగ్నిహోత్రదీక్షాశాలి ధన్యుఁ డంతర్వేది యెవని ముత్తాత
తాత, యెవనితాతకుఁ దాత యీరేడువిద్యలఁ బాటనమ్ము నమించు పాన
కాలు, చదువుమైఁ దండ్రితోసముఁడు వెంకటజోగి తతకీర్తి యెవ్వాని
తాతతండ్రి, సాంగవేదాధ్యేత యనఘచర్యుండు సుందరరాముఁ డెవ్వా
నితండ్రితండ్రి, సర్వకర్మస్వతంత్రుండు శాస్త్రవేత్త యనఘుఁడు త్రియా
మయుఁడు వెంకటావధాని యెవనిజనకుండు శేషమ యెవనితల్లి మూ
గురన్న లెవనికిఁ దమ్ముఁడొకండు.

సీ॥ హారీతసగోత్రుఁడు యాజుష శాఖ దివాకరవంశ మెవ్వానికలర
నుప్పలూర్యన్వవాయుఁడు శ్యామజోగసిద్ధాంతివర్యుండు మాతామహుఁ
డు జనకుండు శంకర శాస్త్రి సుబ్బమ తల్లి సూర్యప్రకాశుండు సోదరుండ
గంగలసాధ్వి వెంకటలక్ష్మి యనఘ చావలివంశజాత యెవ్వానితరుణి
గౌతమీ మండలాంతరకలిత మెండగండియను గ్రామ మెవ్వానికాఁపు
రమ్ము, అతఁడ, వెలనాటి వాఁడను ఏతతయశుఁడఁ, బేరు తిరుపతి
పండితులార! నాను,

ఇక్కడి కీయన యనవద్యహృద్యపద్యరచనాధురీణుండగు విద్వత్కవి యనియు నీయనయొక్కయు నీయనభార్య యొక్కయు వంశములు వేదశాస్త్రసంపన్నములనియుఁ దెలియనయ్యెడు. ఇట్టి మహనీయుఁడగుటచేతనే భూమి జలార్ణవమగ్నముగాకయు నక్షత్రములు నభోవీధినుండి రాలకయు సూర్యచంద్రులు గతిదప్పకయు నున్న యిట్టితఱి నట్టివానిమృతి యెట్టయ్యెనని యాశ్చర్యవిషాదములం గనఁజాలచితిని. ఇఁక రెండవపద్యము విమర్శింతము.

సీ॥ అల లక్ష్మినర్సాపురాధీశ పోషించుచున్నను నయ్యూరనుండకుంట
బందరుహైస్కూ లుపాధ్యాయుఁడుగనుండ నర్థింపఁదతిత్యు లరుగకుంట
గద్వాల రామభూకాంతుండు ప్రార్థింపఁ జనుదెంతుననియును జనకయుంట
ఆత్మకూరునృపాలుఁ డభ్యర్థనము సేయ నెన్నాళ్లకచ్చోటి కేగకుంట
ఏలొకో యంచు మనములం దెంచుచుంటి మాప్తజనులార మనమున్నందఱమును
ఇంద్రుఁడుం బోలవరనగరేంద్రుఁడున్న తత్సుధర్మకుఁజని యుండఁదలఁచి చుండి,

లక్ష్మినర్సాపురప్రభ్వి పోష్యవర్గములోఁ జేరియు నికవి యయ్యూర నింతవఱకు వాసము చేయలేదనునది ముందిందు బోధపడియెడు. ఆ లక్ష్మినర్సాపుర మెచటనో తద్రాజ్ఞిచేఁ బోషింపఁబడుచును నం దేలయుండకుండెనో తెలియవలసియున్నది. లక్ష్మినర్సాపురము పిఠాపురమునకు 3 మైళ్ళదూరమందు నుండియున్నయది. పిఠాపురపు రాజుగారి పినతల్లియగు చెల్లాయమ్మారావుగారను నామె కోలంకవీరవరము లెస్టేటుదారురాలై యయ్యూరు రాజ

ధానిగా నుండుచున్నది. పరిక్రుత మహారాజ్ఞ షష్టిపూర్త్యుత్సవము కూడ నాచరించుకొని వృద్ధత్వముననున్నది. ఎన్నఁగూడెం మెట్టేటు దాతలును సంస్కృతాంధ్రభాషా విదులును సాంద్రభాషాపోషకు లును మహాకవీశ్వరులును పండితపక్షపాతులును సజ్జనులును నగు చెలికాని లచ్చారావుగారికిఁ జెలియలై యున్న గారికున్న యన్ని లక్షణములును గలిగియున్న రామయమ్మారావుగా రా చెల్లాయమ్మారావుగారికిఁ గోడలును భవిష్యద్రాజ్ఞియు నై యం డలరారెడు. అట్టి పండితపక్షపాతినులగుటచేతనే యిట్టి పండితు స్వస్థా నమందుంచి పోషించుటకియ్యకొనిరి. అట్లియ్యకొని పోషించుచు న్నను నీకవి యందే లయుండకుండెననునది విచారింతము. ఈయనను శార్వరివత్సర ప్రభృతి పదునెన్మిది వత్సరములు పోలవరసంస్థానాధీ శ్వరులగు కొచ్చెర్లకోట వెంకటకృష్ణారావుగారు స్వస్థానవిద్వాంసుఁ గాఁ జేసి తాను సంతతనివాసముగా నేర్పఱచుకొనిన కాకినాడనగరంబు నను నుంచి పోషించి యిప్పటికిం జుమారు రెండుసంవత్సరముల క్రింద స్వర్గమలంకరించెను. అంతఁ దత్కాంత యప్పటినుండి పోలవరమునకు వాసము మార్చుకొనుచు నెట్టేటునకే కొంతయిక్కట్టువాటిల్లుటవల ననో యెట్లో భర్తచూపినంత దరమాదర మీశాస్త్రిగారిపట్లఁ జూప మింగాఁబోలుఁ గాకినాడనుండి కదలఁడయ్యె. ఏతదంతరముననే లక్ష్మీ నర్సాపుర సంస్థానికులు దత్పోషణభారమువహించి తమగ్రామమందు వచ్చియుండఁ బ్రార్థించినను గుమారుల హూణవిద్యాభ్యాసంగమునకు భంగమువచ్చునని కాకినాడనివాసమును మార్పకుండెను. ఈయంశము లాతిరుపతిశాస్త్రిగారిచే రచియింపఁబడుచు నింకను నసంపూర్తిదశలో నున్న శుభావతీపరిణయమ్మను నాటకపుఁ బ్రస్తావనయందియుఁ దత్కృత మేయగు శ్రీకృష్ణనిర్యాణమునుండియుఁ దీసికొనిన యీక్రింది మూఁడు పద్యములును వెంకటశాస్త్రిగారు లక్ష్మీనర్సాపుర భవిష్యద్రాజ్ఞీసో దరులగు చెలికాని లచ్చారావుగారింగూర్చి వ్రాసిన యుత్పలమాలికయు ధ్రువపఱచెడిని.

చం॥ తిరుపతి వేంకటేశ్వర సుధీకవికతల్లజులందు నొక్కనిన్ దిరుపతి శాస్త్రి నెంతయుఁ బదింబదిగాఁ బనులెన్ని చేసి లబ్బురముగఁ జెంతని ల్చికొనెఁ గోలవరక్షితినేత కృష్ణరావనుమఱలేని మేటిసఖుఁడై పౌర పొచ్చెము లేక యుండఁగన్, చం॥ పంచమపదించె నాశ్రితులపాలిటి కల్పకమైన కృష్ణభూవరుఁ డనపత్యుఁడై, పిదపఁ బత్నియుఁ దమ్ముని దత్తుఁగాఁగొనెన్, దిరుపతిశాస్త్రి పోషణమునిందితశీలను బాల కామె కున్ భరముగాఁ దోఁపఁగా వదలివైచెఁ గవీంద్రుండు తత్పరిస్థితుల్, కం॥ కోలంకవీరవరముల నేలు జమీందారురాలు హితమతితో నేఁ డాలంబనముగ నుండుఁ గవికుటుంబముఁ బోషింపుచుండెఁ దిరుపతిశాస్త్రిన్, సీ॥ శతవధానము సల్ప సరసులు కబురంపఁ బంపకుండఁగ మానిపింప లేదు, సర్వదేశమ్ముల సభలకుఁ బోవుచో వెంటరమ్మనకుండ విడువ లేదు, పీఁటపైఁ గూర్చుండి పిలువనంపక యుండ నేదినమ్మును భుజియింప లేదు, మొదలుండియుఁ దుట్టతుదదాఁక నొకరీతి గురుభావమున లోటు జరుప లేదు. ఇట్టిరీతిగఁ బనులెన్ని చెండ్లుజరిపి కృష్ణభూపాలకుఁడు దివికేఁగె, నేఁటికాయనకు నాకుఁ గల్గు ఋణానుబంధ మకటా! దైవ దౌర్బల్య మణఁచివైచె,

ఉత్పలమాలిక

ఉ॥ దిక్కులనెల్ల నాత్మగుణ తేజమునించి దివాకరుండు తిర్యక్కులకందరాని గగనాంతరసౌధపుఁ జంద్రశాలపై కెక్కెను లచ్చరాయ! యిఁక నీతనిసంతతి కేమిదిక్కు హాహా! రెక్కలు రానిపిల్లల భరింపఁగ నీవును నేన దిక్కుగా కక్కట! యాతఁ డిప్పటికి నాదగు వైతగు నీపురమ్మునం దొక్కటఁ గాఁపురంబిడిన నూరక యుండద ప్రనీవు, వెల్మవారెక్కడఁగూడ నింతటి యమీనతరంబు దృఢాభిమానముఁ బెక్కురపట్లఁ జూపుటలు వింటిని గంటిని గాని యాతఁ డీ దిక్కు దయుంచునంచుఁ దన చేతమునందు నెఱుంగ లేక నీ దక్కకి గాక నిధానము సొవను చుండియుఁ గాకినాడనే మక్కువనుండెఁ, గాని యొడ మాదృశు లెక్కడి కెట్టువచ్చి మాకిక్కర ణోక విధించుపని యెందుకు, మీరె భరింతు రొక్కచో, నక్కవిరాజుపో

యెనని యాతనిభార్యయు బిడ్డలుం గెదే దిక్కునకేగ నెంచినను. దీనికి సమ్మతింజూపఁ బోరు, సమ్యక్కృతికర్తయై సుకవిమాన్యుఁడునై యతఁ డేగెఁ, బుత్రుఁడో మిక్కిలి బుద్ధిశాలి, యింకేమీఁ టవీనికిఁ దండ్రి వంటి సమ్యక్కవితావిశేషమది యబ్బెను, శంకగొంకింత లేదు, సమ్య క్కవియై సిరుల నను మందంబుధి నోలలనార్చునంతటుఁ దిక్కుగ నుండఁగా మనకుఁ దిర్పతి చెప్పకచెప్పి, యంతియుఁ గ నిక్కువ, మీకుటుంబమును నెక్కొని పోషింపఁగఁ జాలు మేనమామ యొక్కఁడు పెద్దజీతమునను న్నయఖండుఁడు గల్గెఁగాని యీదిక్కరి యిట్లు వ్రాసెఁ గను దీనిని, దీనఁగలట్టిభావముల జక్కగఁగన్న నీకు నిఁక స్వాంతము రాదని నేఁదలంప, నేఁ ఫక్కినో కొంతకాలము కృపత మన మీకవి సత్కుటుంబముల ప్రసిక్కఁగనీక పోషించు నెడ సూరిజనస్తవనీయ మైన పెంపెక్కు, యశమ్ముగల్గు, నదియేకద యొరికి శాశ్వతం బగుల, దక్కినవారలంబలె నుదారత దాఁచితి నేని చేతికిఁ జిక్కిన సద్యశోరమ యుసియుని యెయ్యెడకో చనుంజుమీ, టక్కరి యిట్టి పట్టునఁ గడంగక దాఁకొడినన్న మాట యీకైక్కటకేను వేఱొకటి యెయ్యెడఁ జెప్పఁగనేల, సర్వమా ఫక్కి హృదంతరంబునకు వచ్చియె యుండును, గీర్తి వచ్చి యేదిక్కున లేనునాకను దీనతె నిన్ను వరించు చున్న దీచక్కని యెమ్మెలాడిని వెసంగొని పేర్మి సుఖింపుమయ్యా, నీ కిక్కతనల జయంబెసఁగు, నింకయు నీవు నెలుఁగు, దైన నేఁ కక్కవి రాజసందుఁగల యాదృతిచే నిటు చెప్పుచుంటి. నేముక్కలో నేర్చి నందులకు మూర్ఖుల వేడుటకన్న విజ్ఞుఁడౌ చక్కని నిన్నువంటి సరస ప్రసరుం గవితామతల్లికిఁ బ్రక్కకుఁ జేర్చు టొప్పగుటఁ బద్యము నల్లితి నిన్నుఁ గూర్చి, నివిక్కృతి కింతకుల మునుపె యేర్పడియుండిన నుందుగాక, నేనిక్కవితల రచించి ఫలమించుక పంచికొనంగరాదొకో నిక్కము మీకుమాకు నటె నేఁటిదిగాదు ఋణానుబంధ, మేనెక్కడి కేగ కూరకయు యింటవసించుట యీకెలుంగు. దీచిక్కుదయించి నిన్నిపుడు చేయిడి కోరుచున్నవాఁడ, నీయక్కఆదీర్చి మేల్సిరియు

నాయువుఁ గీర్తియుఁ గైకొనంగదే, దిక్కిఁకయీవె నీరికని దేవుఁడు వ్రాసెను మూఁడు పంక్తులఁ దక్కువగాద యిక్కుతనఁ ద్వద్ఘనసంపద లచ్చెరాణ్మణీ!

లక్ష్మీనర్సాపుర సంస్థానికులచేఁ బోషకభృతి యొసంగఁబడు చున్నను దిరుపతిశాస్త్రిగారు తానుమాత్రమే యాసంస్థానమునకు వచ్చుచుం బోవుచుఁ దనకుటుంబమును గాకినాడలోన యుంచి మరణించినకతంబున వారి కుటుంబమును బోషించుటయందుఁ బట్టిన భార ముండక పోవచ్చునని వెంకటశాస్త్రిగారు తల్లక్ష్మీనర్సాపుర భవిష్యద్రాజ్ఞీసోదరులైన లచ్చారావుగారి కిట్లువ్రాసిరి. కాని విద్వత్ప్రియులును నుదారశాఖనులును నగు నవ్వారి కితత్కుటుంబ పోషణ మొకభరముగాదు. పోషించియే తీరుదురు. ఇఁక బందరు హైస్కూలు ఉపాధ్యాయపదవి కీశాస్త్రిగారు పోవుండుటకుఁ దత్రత్యు లభ్యర్థించునప్పటి కింకను బోలవర ప్రభువులు బ్రతికియేయుండి యందుల కంగీకరింపమియుఁ దత్ప్రభువును వీడియేగుట కీయన కిష్టము లేమియుఁ గారణములైయున్నవి. అయ్యాదియు నాత్మకూరు గద్వాల భూపాలకులు ప్రార్థించినప్పు డందేగకుండుటకును కారణమును శ్రీకృష్ణనిర్యాణములోని యీక్రిందిపద్యము స్పష్టపఱచెడిని.

సీ॥ ఆత్మకూరునృపాలుఁ డాస్థానకవులకండంచుఁ బెన్భక్తిఁ బ్రార్థించినపుడు
గద్వాల రాజభూకాంతుండు మన్నగ్రహారమిచ్చెద నుండుమన్నయపుడు
ఇతరభూపతు లెందఱెందఱో తనయొద్ద నుండుకోఁదలఁచి పిల్పించినపుడు
పాఠశాలలయందుఁ బండితపదవిఁ గైకొనుఁడంచుఁ బౌరులు కోరినపుడు
కృష్ణభూపాలగుణశంఖకీలితుండఁనగుచు గదలంగలేనైతి, నకట! యట్టి
పండితుండైన బ్రాహ్మణప్రభు వుపాస్యసుగుణుఁడింకెవ్వఁడున్నాఁడు జగతియందు,

ఇఁక మూఁడవపద్యమునకుపత్త్రము.

సీ॥ మేదినీంద్రులకన్న మేటియౌ నింద్రుఁడే యర్థించి యాహ్వానమంపినాఁడో
పూర్వపోషకుఁడైన పోలవరేశుండె కూడియుండమటంచు వేఁడినాఁడో
గురుఁడు బ్రహ్మగురుండె మఱియు సేవోచెప్ప రెంచి తాఁబిల్వఁగఁబంచినాఁడో
కేరడంబులువ్రాసి కృష్ణకవీంద్రుఁడె బలువివాదమునకై పిలిచినాఁడో

ఇంత ముందేగి యందున్న హితజనంబు లెవరుగమ్మంచుఁ దన్నుఁ బ్రార్థించినారో
పోయి బాఁ డమరావతీపురవరమున కకటా! తిరుపతిశాస్త్రి యీయవనివిడిచి,

ఉత్ప్రేక్ష [illegible] వచించుచో నింకఁ దెలిసికొనవలసినది బ్రహ్మ[illegible] గృష్ణ [illegible] నెవరనునదియు. కృష్ణాజిల్లా కొవ్వూరుతాలూకా కడియెద్దయను గ్రామము నివాసముగాఁగలిగి కాశీక్షేత్రంబున ముప్పదివత్సరంబులుండి కొంతకాలము వ్యాకరణశాస్త్రము జదివియుఁ గొంతకాలము విద్యార్థులచేఁ జదివించియుఁ బదపడి స్వదేశమునకువచ్చి గోదావరీతీరస్థంబగు ధవళేశ్వరంబను గ్రామంబున సంపన్నగృహస్థుల [illegible] నొక యన్నసత్రమును సాఁ[illegible] [illegible] విద్యార్థులకు వ్యాకరణమునేర్పుచు బహు[illegible] జేసియున్న చర్లబ్రహ్మయ్యశాస్త్రిగారే పై బ్రహ్మగురువులు. తిరుపతివేంకటేశ్వరీయమైన [illegible] పురాణ [illegible] గృతికర్తయును వారే. అట్టిమహా మహులు [illegible] కొనసి [illegible] త్ప్రేక్షింపఁబడి [illegible] కృష్ణ[illegible] పూర్వోత్తరము [illegible] వేంకటరామకృష్ణకవులని బిరు[illegible] పితాపుర[illegible] విద్వాంసులుగానుండి కవితయును [illegible] ప్రకటించుచు నుండిరి. వారును తిరుపతివేంకటేశ్వరు[illegible] స్పర్ధులైన [illegible] యుండుదురు. [illegible] తిరుపతివేంకటేశ్వరు [illegible] ఁడనె ప్రసిద్ధులాడఁదొడంగి [illegible] దూరస్థులైరి. పూర్వోక్తకవుల కవరాధ[illegible] లోకనిందకు బాత్రులైరి. తిరుపతి[illegible] కాలముననే కృష్ణకవి మరణించెను. గావునఁ దిరుపతిశాస్త్రిగారి స్వర్గ్యానమునుగూర్చి యుత్ప్రేక్షించుచు వేంకటప్పుల[illegible] కూడ దూర్పవలసివచ్చెను. తిరుపతివేంకటేశ్వరీయమైన గిరత గ్రంథమునందు [illegible] గారికులైన రామకృష్ణకవుల [illegible] దూషణాలోడితములు [illegible] యున్నవి. [illegible] బోధపడుటకుఁగల

యొక్క పద్యముమాత్రి మిచ్చుటఁ గనఁబఱచెదను. ఇది కృష్ణకవి పోయినతర్వాతఁదిరుపతిశాస్త్రిగారు వెంకటరామకవికి వ్రాసిపంపినది.

మ॥ ధ్వజ మెత్తించినవాఁడు దేవగురు నిందల్పేయ వాఁ, డట్టియా
రజముం జేసి నశించెఁ గృష్ణకవి, సూర్యారాయభూపాలు నా
త్మజుఁడౌ కుప్పసి కోనమాల్గఱపుచుఁ మర్యాద మెంపార ను
చ్చజను ల్వేంకటరామ ! నీవు శుచివై సద్వృత్తిజీవింపుమా॥

తరువాత

సీ॥ విని భవన్నామంబు మనములఁ ధ్యానించు గుణవంతులే యొక్క కోటియుంది
కని భవద్గ్రంథంబు లనయంబుఁ బఠియించు లక్షణజ్ఞులె యొక్క లక్షయంది
కొని భవత్సఖ్యంబు గురుభక్తిఁబూజించు విద్వాంసులే యొక్క వేయియంది
తిని భవత్పంక్తిని ఘనకలల్పతిలుంచిమీఱు శిష్యులె యొక్క నూటియంది
మని భవల్లోప్యవర్గమందున సతంబు సతిసుతుల్మొదలగువార్లె చాలనుంది
ఇంతమందిని ద్యజియించి యింద్రపురికిఁ జనుటతగునయ్య తిరుపతిశాస్త్రి! నీకు

అనునదియు నొకపద్యము. ఏతత్ప్రథమపాదార్థమునకుఁ దిరుపతి వెంకటేశ్వరుల పూర్వోత్తరములు బాగుగా నెఱుఁగకుండినను నెల్లక డలంబాఱిన తత్కీర్తిలతావితానములఁగాంచియే మహాకవులని సర్వదా స్మరణించు విదేశీయులే సాక్షులు. ద్వితీయపాదార్థమున కంతకన్న మిన్న యగుతరగతిని జేరి కడుదూరముందుండినను దద్గ్రంథములఁ దెప్పించుకొని యనవరతముం బారాయణమొనరించు కవిత్వాభిమానులంద ఱును సాక్షులే. తృతీయపాదార్థమున కస్మదాదుల మనేకులము సాక్షు లమైయున్నవారము. చతుర్థపాదార్థమునకుఁ గొప్పరపుసోదరకవులు గుంటూరులో తిరుపతి వెంకటేశ్వరుల మీసముల ప్రశంసతీసిననాఁ డెక్కడెక్కడినుండియో యేగుదెంచి వారిపైఁ గాలుద్రవ్విన వేలూరి శివరామశాస్త్రిగారు అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు మొదలగు విద్వత్కవిశతావధానులే విస్మృతసాక్షులు.

తరువాతి తేటగీతిలోని విషయమును దేటపఱచెద. తిరుపతి శాస్త్రిగారిభార్యచావలి సూర్యప్రకాశరావుగారి సోదరియగు వెంకట లక్ష్మమ్మయనునది వినియేయుంటిరి. ఆమెయందు శాస్త్రిగారు నలుగు

రుక్కామరులం గనిరి. అందు జ్యేష్ఠుండైన వెంకటావధాని యేకోనవింశతి వత్సరముల యీడువాఁడు. స్కూలుఫైనలు చదువుచున్నవాఁడు. తండ్రిమరణమునకై విలపించుచు నాబుమతి లిఖించినపద్యము లొకకొన్ని మచ్చునకై యిచ్చుచుంటిఁగానఁ బఠింపుఁడు.

మ॥ ఒకనాఁడేనియు మాదు తప్పిదము లెన్నో సైచుటే కాని ము
ఖ్యముగ వల్లెత్తియునన్ గుపాపికలితంబుల్వాక్కు లాడంగలే,
దకలంకంబగు ప్రేమతోడ భవదీయానుగ్రహంబాను మా
కిఁక నాభాగ్యము లేదుగా జనక! మమ్మేరీతిగా వీడితో,

శా॥ వారంబేనియు శయ్యపై నొరుగుచున్ బాధల్పడన్ లేదునీ,
వారంభించినదాదిగా రుజకు నంత్యావస్థదాఁకన్ మహా
ధీరత్వంబునఁ దిర్గుచుంటివి, యిఁక నేదేవుండు నీకడ్డమే
తేరన్ లేదు సుధాంశువాసరము రాత్రిన్ శ్వాస బాధింపఁగన్,

మ॥ "జననంబెత్తినదాదిగా నెఱుఁగ నేజాడ్యంబు, యుష్మద్దయా
జనితారోగ్యనిరంకుశప్రతిభఁ బంచాశాబ్దమేగంగ వే
చనుదెంచెం జనుదెంచె నేఁటికి మహోష్ణంబైన మేహంబు, దీ
నిని బాపంగలదేవుఁడెవ్వఁడిఁకఁ దండ్రి! సూర్యనారాయణా!

మ॥ బహుమూత్రామయ మొక్కడేరుపడి దివ్యంబైన దేహంబు ప్రి
త్యహముం గార్శ్యముఁ జేయుచుండినను వైద్యంబేమియుం జేయ క
న్వహముం జాలజపించుచుంటి భవదీయంబైన సన్మంత్ర మో
యహరీశా! దయయుంచి ప్రోవఁగదవయ్యా! సూర్యనారాయణా!

మ॥ దయ యేమూలనుడాఁగెనో, భవదుదాత్తంబైన మంత్రం బనా
మయదం బేమయిపోయెనో, యమలనామ ప్రాభవం బెందులో
వ్యయమైపోయెనో, దేవభక్తునకు సంప్రాప్తించునే మేహవా
ర్మయు, మీయామయ మెంతమోసపుది యౌరా సూర్యనారాయణా!"

మ॥ అనుచున్ సూర్యుని లోకబాంధవు నతం డారోగ్యమీఁజాలువాఁ
డనుచుం బ్రార్థనఁ జేసితి, వదియుఁ గాదాయెన్ సహాయంబు, నీ

వసం[illegible] భీతిఁ దోరలాడునట్టి శివభార్యారత్న మొనర్చు ఘనం
బనుకంపం గనుపించఁ జేయ దగదా! [illegible],

మ॥ సతతిం బుత్రుల మిత్రశిష్యులను [illegible]బును స్వీ[illegible] స
ద్గతిం బొందఁగ మానుజన్మ[illegible] దేవ్య[illegible]
భితమౌ వస్తుల నేర్పరించునగదా? [illegible]
పితృ[illegible] ప్రాజ్ఞుఁడ వయ్యుఁ జెప్ప[illegible] నిం[illegible] నందినో,

ఉ॥ చెప్పిదొ మానెనో [illegible] నెప్పుడ[illegible] మంత్రిరో
ముప్పున[illegible] నిఁక [illegible]
[illegible] దీన[illegible] దండ్రి! [illegible]
బొప్పనె చెప్పుకొం[illegible], [illegible],

సీ॥ బ్రతికియుండిన నాఁటి బ్రహ్మ[illegible]
లేదు, అంబుధి నాదంబున తెరలించు [illegible] వేదరవము
[illegible] నేడు [illegible]
[illegible], కాంకళానిధి బాలసరస్వతి [illegible]
[illegible]
చుండ, పుట్టినది మొదలు మరల[illegible]
[illegible]

ఈ పద్యధోరణిని బట్టిచూడ [illegible]
చుచున్నను నిప్పటికే సంస్కృతాంధ్ర[illegible] సాహిత్య [illegible]
తిఁ గలిగియున్నవాఁడని బోధపడక మానదు. [illegible]
వాండుపి. అట్టివాండ్రు జనక[illegible] [illegible]

తే॥ ఇంతమందిని విడిచను [illegible] భిన్నమై [illegible]
నున్న వెంకటశాస్త్రిల నుదుకఁజేసి [illegible] శాస్త్రివర్య!

ఇది [illegible] శాస్త్రి [illegible]
పతిశాస్త్రిగారికిని గల [illegible] చున్నది
ఈ వెంకటశాస్త్రిగారిపేరు [illegible] యున్నదిగాని
యాయన పూర్వోత్తరములు [illegible]. ఈయంశము [illegible]

జాతకచర్యలోని [illegible] క్రములందు స్పష్టము.

తే॥ ఆరెంటు [illegible] స్పష్టత [illegible] ములు [illegible] బుద్ధి [illegible] నాక్షు [illegible]

చం॥ వయస [illegible] సకల [illegible]

[illegible]

[illegible]

[illegible]

చం॥ [illegible] నా [illegible] క్ష [illegible] హెచ్చుత [illegible] నో [illegible]

[illegible]

[illegible] యుండో [illegible] వెంకట [illegible] శాస్త్రి [illegible] చి [illegible] వృ [illegible] మము [illegible] అవధానములు [illegible] ర్థ [illegible] నము [illegible] నిత్యం [illegible] జాటు [illegible]

సీ॥ [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

అనియు [illegible] గాలి యుండే [illegible] వెంకట [illegible] శాస్త్రిగారి దుఃఖ

మును వ్యక్తీకరించు నీ క్రిందిపద్యములను జూడుఁడు.

సీ॥ గురుఁడు బ్రహ్మయశాస్త్రి కొనియాడు నెవనిఁ గర్ణాటసీతారాము
సాటిఁజేసి, తోడికలార్థులేఘూర్వహుతెల్పి కీర్త్యవహించి కలహమ్ము
సలుపుచుండ్రు, ఎవఁడెవ్వడును బాల మెలమివిప్పకయ వ్యాకరణపాం
డిత్యపరీక్షముానె, ఒకఁడునచ్చని నాదుగర్వమ్ము సడలింపఁజాలె
నెవ్వని మనీషాబలమ్ము, ఎవఁడు నాకెక్కుడయ్యు నాయెడలఁ గారణాం
తరమ్మున గురుభావ మంతరంగమున నెకాక వెలికిఁగూడఁ గనఁగఁజేసె
నట్టితిర్పతికవి దివికరిగెఁ నకట! ౧

క॥ నాకన్న ధీబలమ్మున నేకాదు తనూబలమున నెంతయు హెచ్చౌ
లోకస్తుత్యుఁడు తిర్పతి నాకన్నన్ మున్న యెట్లు నాకముమట్టెన్, ౨

మ॥ కలలోనైన నతండు ముందనుచు వెన్కన్ నేనటంచున్ మదిన్
దలఁపంబో మతఁ డేనుగూడ, నెటు లీతార్యాణు చేకూరెనో,
బలవంతుండె మహాహాన్నతంపుఁబదవిం బ్రాఁకంగనర్హుండు, దు
ర్బలుఁడో కాఁడటుపంటివాఁడనుట సర్వత్రానుభూతంబకా, 3

ఉ॥ ఏనల నూజివీటిసభ కేగిత నిఁ దిగఁద్రావియన్న కో
పాననకాదె యొంటరిగఁ బాకరిపుం గనఁబోయితివ్వ డో
ధీనిధి! తిర్పతీ! యచటి ధీరులతోఁ గలహమ్ముగల్గు న
ప్డేనియు నేను నీస్మృతికి నెక్కకపోనుజుమీ సుమిత్రమా! ౪

కం॥ నను దర్శనమిప్పింపుండని వ్రాసినలేఖ నాకు నందకమునుపే
చనినాఁడవు స్వర్గం, బేమిని నాతోఁ జెప్పఁదలఁమింగాదెసఖా! ౫

మ॥ కృతకృత్యుండవునీవు వేఱొకనితో నేమేని చెప్పం బనే
మి? తుది న్నన్నొకసారిమాటకె చెల్మిం జుమ్ము రమ్మంచు వ్రా
సితి, పోష్టుండనిపల్లె మాట నది నేఁ జెల్లింపలేనైతిఁ, ది
ర్పతివిద్వత్సుకవి! క్షమింపనిది యర్హాం బెమ్మోయిం బేర్మిమై, ౬

ఉ॥ నీకొమరుండు సత్కవితనేర్వఁగఁజాలిన బుద్ధిశాలి, త
ద్ధీకుశలత్వమున్ సరిగ దిద్దిత్వదాత్మకు మెప్పొసర్చు, నం

దాఁకను నాదురాకకయి నాకమునందుఁ బ్రతీక్షసల్పుమ
య్యా! కవితిర్పతీ! వ్యవధియాటకు సైఁపఁగదయ్యయియ్యెడన్, 8
మ॥ మృతులంగూరిచియేడ్చుపద్యములు నే నేనాఁడుఁ జెప్పన్ మహా
మతి! యోతిర్పతిసత్కవీ! త్రిజగతీమాన్యాత్మ విక్టోరియా
సతిలోనా మృతులెల్ల నీకతననే స్వర్గం బధిష్ఠించి, రే
నతిపాపాత్ముఁడ, నాకు నీకతనలే వాలాటి సౌభాగ్యముల్, 9
తే॥ అలదివాకరుసకుఁబోలె న స్తమయము నుదయమునుగూడ నిజము
న కుండఁబోవు, నీయశఃకాయమునకని నేనెఱిఁగియుఁ బాపురతఁజేసి
విలపింపవలసె సఖుఁడ! 10

అట్లు వీర లొకరియెడ నొక రత్యంతమైత్రితో నభిన్నముగ వర్తించుటచేతనే

తే॥ జగతిఁ దిరుపతివెంకటేశ్వరులుగాఁగ నున్నవారలు మీరిర్వు రొక్కఁ
డగుచు, నుభయులును వేఱువేఱుగా నున్నయెడలఁ దిరుపతివనీవు,
వెంకటేశ్వరుఁడ నాతఁడు,

చం॥ తిరుపతివెంకటేశ్వరత దీప్తియొసంగెను మీకు ధాత్రిలోఁ,
దిరుపతియంచు భిన్నమగుతీరున నిన్నును నట్లు వెంకటే
శ్వరుఁడని తద్బుధుల్ నుడువ జన్మశతంబులకేని తన్మనో
హరత ఘటింపఁ, దేమిటికి నట్టులొనర్చితి విద్వదగ్రణీ!

చం॥ తిరుపతివెంకటాభిధము ధీర! చెవింబడినంతమాత్రనే
తిరుపతివెంకటేశుఁడనుదేవుసిగాఁ దలఁచెన్ జనంబు మున్,
మఱిమఱిఁ ద్వత్కమహిమంబు లెఱింగినమీఁదఁగూడ నా
తిరుపతివెంకటేశ్వరమతిన్ విడనాడకె యుండి రెప్పుడున్,

చం॥ అట్టి యశస్కరంబయిన యాఖ్యను నిర్వురుఁ గూడియుండి యి
ప్పట్టున వెంకటేశ్వరుని బాసితి వింద్రసభాదిదృక్షు, నీ
కెట్టులఁ బ్రాణమొప్పినది యిట్టుల వీడిచనంగ నక్కటా!
పుట్టెడుదుఃఖమందునను ముంచితి వెంకటశాస్త్రిఁ దిర్పతీ!

అని యీనాలుగుపద్యములును వ్రాయవలసివచ్చినది. వెంకట

శాస్త్రిగారి దుఃఖము చూపఁబడినది.

ఉ॥ వేంకటశాస్త్రిగారు కవి పిజ్ఞతకవిన్ని దుఃఖ సంగతి ని
ష్పంకిలుఁడై తొలఁగిలాడనుచు భావన సేయుచుగాని దుర్భరం
ట్లింకెటులీదఁగాఁగలరొ యీవిపదంబుధిఁ దోఁపదయ్యె నే
ణాంకశిరస్క జహ్నుతనయాస్ఫటికోపమకీర్తి! తిర్పతీ!

ఈపద్యమున దుఃఖాపనోదనసమర్థమైన ప్రాజ్ఞత్వము వేంకటశాస్త్రిగారియం దభివర్ణించుచును స్నేహితులైన యస్మదాదుల దుఃఖమందలి యతిశాయిత్వము సూచింపఁబడినది. క్రిందిపద్యములన్నియు నీవిషయమునే వ్యక్తీకరించెను.

క॥ పఱతెంచితి వారాణసి, కరుదెంచెడివేళ మరల నస్వస్థతునౌ
తిరుపతి వేంకటకవులను దరిసించెదననుచు మదిని దలఁచుచునుంటిన్, 12

క॥ తిరుపతి సురపతిఁ జేరెను, హరహర! యిఁక నేమటంచు ననుగుదు నటకున్,
దిరుపతి దరిసింపక యీ యురుగవలెను వేంకటేశు నంతికమునకున్, 13

ఆ॥ కాశికాశియందుఁ గలవరించి చిరంబు వచ్చినాఁడ నేఁటివఱకు నేను,
కాశియందు యుంటిఁ గాని యందుండుటమాత్రమె, మెదడఁ దిరుపతిని స్మరించుచుంటి, 14

చ॥ తిరుపతినుండి కాశికను దిర్పతిఁ గాశికలోన నుండియున్
స్మరణము సేయుచుంట యది సజ్జనలక్షణమైనఁగాని యీ
స్మరణముమాత్రమె మట్టిదనఁజాలను దుఃఖదమౌట నెంతయున్,
విరహమునుమీఁదిసం స్మరణ వేదుకసేయు దదెట్టివారికిన్, 15

సీ॥ నాఁడుఁగాశివిశ్వనాథుదర్శనముచేఁ గలిగిన యామోదకలనయెల్ల
భాగీరథీస్నానఫలభాగినగుటచేఁ బెంపొందినటువంటి ప్రీతియెల్ల
నల త్రివేణీస్నానమాచరించి కృతార్థుఁడైతినంచుకొన్న హర్షమెల్ల
నర్మదానదిఁ గ్రుంకి నానావిధాఘముల్ పాపికొంటినటన్న ప్రమదమెల్ల
నిజయశశ్చంద్రికావ్యాప్త నిఖిలదిశుఁడు నజ్జభవురాణిదో పురుషావతార
మైన తిరుపతిశాస్త్రిస్వర్యాణవార్త వినినతోడన మందీభవించె నకట? 16

సీ॥ శశ్వదాచరిత యుష్మత్సమావేశిత మనుట యీనాఁటితో మఱవవలసె,
జలధిగంభీరనిస్వనభవద్వచనము ల్వినుట యీనాఁటితో వెనుకఁబట్టెఁ,
ద్వన్నిమిత్తంబుగాఁ దనరు సత్సభలకుం జనుట యీనాఁటితోఁ శమితమయ్యె,
భవదీయ శత ధానవిధ వైచిత్రి గనుట యీనాఁటితోఁ గట్టుపడియెఁ,
దాక్షిణ్యకలామహత్త్వము కనుగయనుట యీనాఁటితోడనె యంత్యమయ్యెఁ
గనము వినము భవాదృశకవులనింక క్షమ దివ కర్లతిరుపతిశాస్త్రిగారు!

సీ॥ త్వన్నిమిత్తంబుగా నెన్నియోవిధముల నేడ్వంగవలసెఁగా యింకమాకుఁ,
ద్వజ్ఞాపకార్థమై తగుచిహ్న మెద్దియో నిలుపంగవలసెఁగా నేఁడుమాకుఁ,
ద్వన్నామమును జెప్పి తర్పణం బేనాఁడు విడువంగవలసెఁగా విడకమాకుఁ,
ద్వదృణమోచనముకై తగు పిండదానంబు చేయంగవలసెఁగాఁ జీవరమాకుఁ,
గలసిమెలసి నీదుకవితాపరిస్థితుల్ గాంచుకాలమెల్ల గడచిపోయి
యిట్టికష్టకాల మేతెంచెఁ గటకటా! విధివిధానమునకు వేఱుగలదె,

వీనిలో నేను గాశీ విశ్వనాథాది సందర్శన మొనరించుచుఁ గ్రమ్మఱుటలోఁ దిరుపతి వెంకటేశ్వర సందర్శనమును జేయనెంచియుండఁ గాశీక్షేత్రమునకే తిరుపతిశాస్త్రిగారి మరణము వినఁబడుటయు నందుమీఁదటఁ జేసిన పరిదేవనమును గానవయ్యెడిని. కాశీక్షేత్రమునకు హైదరాబాదుమీఁదుగా నేగి జగన్నాథ రాజమహేంద్రవరముల మీఁదుగా వచ్చిన భూప్రదక్షిణముగుటవలన నాప్రయాణ మట్లు నిశ్చయించుకొంటిని. అందుఁ గాకినాడతరువాతనే వెంకటశాస్త్రిగారి నివాసమైన కడియము తటస్థించు. కనుకనే ముందు కాకినాడలోనుండు తిరుపతిశాస్త్రిగారిని దర్శించి వెంకటశాస్త్రిగారిసమ్ముఖమున కేగనుంటిని. దైవమందులను భిన్నమాచరించినందులకు వగచుచు వెంకటశాస్త్రిగారిదర్శన మొనరించి వారియింట నైదుదినములుండి రాఁగలిగితి. అచటఁ దద్దంపతులు మాదంపతులయెడలఁ జూపిన యాదరమునకుఁ గృతజ్ఞతావిష్కరణముదప్ప నెంతయుం బ్రతిసేయఁజాలమికి విచారింతును. శిష్యవత్సలుఁడగు నా మహోదారునిచే నన్వహము నాచరింపఁబడు నతిథిసత్కారము వర్ణనాతీతము.

ఉ॥ భద్రగుణుండునున్ నిఖిలభారత బంధువునై జనంబు ని
ర్నిద్రముఁజేసినట్టి గణనీయునిఁదాఁదిలకున్ బలింగొనెన్,
సద్రచనాప్రతర్పితవిచక్షణుఁ దిర్పతిశాస్త్రిఁగూల్చెనీ
రౌద్రియ. దీనికిప్పటికి రాదవసానమిఁకేమనన్ వలెన్,

రౌద్రి సం॥ కార్తిక బ ౧౨ భౌమవాసరమునఁ దిరుపతిశాస్త్రిగారు స్వర్గమలంకరించిరి. లోకమాన్య బాలగంగాధర తిలకుగారురౌద్రి సం॥ అధిక శ్రావణబహుళ ప్రతిపత్తిథిని గీర్తిశేషులైరి. అందువలననే దీనియవసానమునకు నిరీక్షింప వలసివచ్చినది.

ఉ॥ రౌద్రిగతించినం బిదప రానగు దుర్మతి కూడి దుందుభిన్,
క్షుద్రశరత్తు లాపయినఁ జూపదు నిండొకసాలు, గడ్డెపో
భద్రమునీకు వాటిలుట భారతమాతరో! యంతలోన శ్రీ
తాద్రిసమానధీరులగు నాద్యుల కెవ్వరి కేమియౌనొకో, 20

రౌద్రి తర్వాత దుర్మతియుఁ బిదపఁ దుందుభి రుధిరోద్గారి రక్తాక్షి క్రోధన క్షయంబను వరుసగా వచ్చుసంవత్సరములు. ఇవియన్నియు రుద్ర సంవత్సరములనియు లోకమున కనిష్టదాయకములనియుఁ బ్రతీతి. కావునసిట్టి చెడువత్సరములు గడచులోపలఁ గీర్తికరులగుపురుషు లెందఱు కీర్తిశేషులు కానుండిరో యనుభయముచే

కం॥ అమ్మా! యాంధ్రావనిరో! క్షయమ్ముక్షయమ్మందునకఱకు నధికయశోవం
తమ్మగుసంతానమువాస్తమ్మున నొకరత్నగట్టి తగ మనుపఁగదే, 21

అని తత్క్షేమసాధన మాంధ్రభూమికిఁ బ్రతిపాదితము. ఇట్టికవీంద్రునిమరణమునుండి వెలువడిన మదీయ దుఃఖప్రవాహమును గొంత వడి సాగనిచ్చి యంత

మ॥ మనమా! యేటికి మోహవార్ధి నను నీమాడ్కిం బడంద్రోసె, దీ
ఘనుఁడే కాముని పస్మదాత్మభవుఁడీల్లన్ దుఃఖవారాశిఁ గూ
లినఁదా వచ్చి మృతున్ గుఱించి చనదీలీలన్ విలాపంబు నీ
కని మోదార్చెఁ, దదీయబోధ యుపయోగ్యం బంద యింకేటికిన్, 22

అని తదపనోదనోపాయము మన్మసంబునకు బోధించుకొంటిని. ఒకపరి మత్తనూభవుండు మృతుండుగా మహాశోకంబుననున్న నన్ని తిరుపతివెంకటేశ్వరులిరువురును మద్గృహంబునకువచ్చి యోదార్చిపోయియుండిరి. ఆవిషయమును నాయెడల నమ్మహామహులకుఁగల ప్రేమయు వెలిఁబుచ్చుటకుఁగా నీపద్యము వ్రాయఁబడినది.

చం॥ మదిగడుఁజంచలమ్ము, తనమౌర్ఖ్యమువీడ దదెంత చెప్పినన్,
పొదరయెదో వెళ్లఁబోసికొనఁజూచుచునున్నది, పద్దియఁ బుల
న్గదురుపఁబోవుచున్నయది, నూల్కొనకీవు కరంబ! వ్రాయఁగా,
నిదివఱ కెంతమంది లిఖియింపరు, వానినిబోలవివ్వెటన్, 23

సీ॥ చెలిమిమైనాధీరు చెంతకులిఖియించు కష్టగాదిద్ది శోకష్టకాని,
భక్తిమైఁదత్ప్రాజ్ఞుపైనుంచు మృదుపద్యసరముగాదిది దుఃఖభరముగాని

కాంతుమైఁదత్కవీట్కవనంబుపైఁజూపు మెప్పుకాదిది కన్నిచొప్పుగాని,
యాస్థమైనయ్యార్యు నవధానమును సెబాసనుటగాదిది యయోయనుటగాని,
యెందుకనివచ్చినది యిది, యీయరణ్యరోదనమువిని యెవ్వఁడాహ్లాదపడును,
వడకుకొనుచేలవ్రానెదీవహీని గరమ! బాష్పజలములఁదడిసెడి పత్రమందు, 24

ఈపై రెండుపద్యములును నానునేను దుఃఖోపశాంతి చేసికొనుట కుపయోగించినయవి. అందు మొదటిపద్యమున శాస్త్రిగారి నిర్యాణమునకై వగచుచు ననేకు లనేకపద్యములు వ్రాసియుండుటయు నీ నా పద్యంబు లవ్వానికిఁ దుల్యంబులు గాకుండుటయుఁ దెలిపెడిని. ఇతరులు వ్రాసిన యాయాపద్యంబు లితరపత్రికలయందుఁబ్రచురింపఁబడియే యున్నయవి.

అందు మన్మిత్రులగు కలువలపల్లి రంగనాధశాస్త్రిగారి వదలఁగూడని యొక్క పద్యముమాత్రమిాక్రిందఁ బొందుపఱచెదను.

సీ॥ ఒకపాదమిావు వేఱొకపాదమును నీదు సహపాఠి వేంకటశాస్త్రి వింత
గొలిపెడి ధారణాబలమున శతలేఖినీపద్యసంధాననిపుణులగుచు
ననవధానతలేక యవధానములుమిారు సలుప విస్మితులౌచు సభ్యులెల్లఁ
గడు దంట లీదంటకవులని మెచ్చఁగా వన్నెకెక్కుటగాంచి పలువురిపుడు
జంటకవులువెల్వడిరి ప్రశస్తిఁబడయఁ, గొలుత రవివర్మచిత్రకౌశలముఁజూపఁ
బిదప నెందఱో శిల్పులు వెడలలేదె, దారిజూపినపొడలు మిారకారె,

ఇక నా పద్యము

చం॥ అరుగునుగాక స్వర్గమున కక్కవి, తత్కృతగ్రంథరాజముల్
పరఁగుచునుండవొక్కొ మహిపైన ననేకము, కీర్తికాయుఁడై
వరలెడివానిఁగూర్చి యిటువ్రాయఁగరాదు కరంబ! లేఖినీ!
విరమణమాచరింపుఁడిఁక వెంకటశాస్త్రిల నూఱడింపుచున్,

అనుపద్యమునఁ దెలుపఁదగిన చరిత్రాంశము తిరుపతిశాస్త్రిగారు రచించినగ్రంథము లెవ్వియనునది. ఏగ్రంథమువ్రాసినను దిరుపతివెంకటేశ్వరులు కలిసియే వ్రాయుచుందురనియు నొక్కొక్కటి యొక్కరేవ్రాసినను దిరుపతివెంకటేశ్వరీయమే యగుననియు నిదివఱకే తెలిపియుంటిని. అట్టి తిరుపతివెంకటీయగ్రంథము లాంధ్రలోకమున నేమాత్ర మాంధ్రభాషాజ్ఞానముగలవాఁడును జదువక యుండఁడు.

తత్కృతములు శతసంఖ్యలుగా నున్నయవి. అందు మూడుభాగ ములు ముద్రితంబులుకూడ. వారి శతావధానములును భారతనాటక ములును శ్రవణానందమును నవ్వియువ్వియునవేల పెక్కుగ్రంథము లెవ్వ రియింటలేవనియు నందలిపద్యము లెవరికిఁ గంఠస్థములుగావనియు మరల నేనీ పిష్టపేషణమొనరింతును. కావునఁ బ్రాజ్ఞుఁడగు వెంకటశాస్త్రిగా రేతన్మృతిజనితదుఃఖ మాపుకొనఁ గలిగినను నాబోఁటుల పామరతవీడ లేక యీదుఃఖముతో భాషాభివృద్ధికిఁ జేయఁదగు సాహాయ్య మిఁకఁ జేయుదురో చేయరో యనుభయముచేఁ బ్రార్థనాపూర్వకముగఁ దద్దుః ఖాపనోదనము నకుఁగా వ్రాసిన యీక్రిందినాలుగుపద్యములును దదు పరి తత్కృతులకిరువురకును జేసిన మంగళమును బఠించి యింతపర్యంత ము మీకుఁగలిగించిన శ్రమమునకై మన్నింప వేఁడుచున్నవాఁడను.

ఆ॥ చనినవాఁడవు చనితివి స్వర్గమునకుఁ, జక్కనుండుము తిరుపతిశాస్త్రివర్య!
త్వత్కృతగ్రంథరాజముల్ త్వద్యశంబు నవనిపైనుండుపర్యంత మచటనీవు,

చం॥ తిరుపతిశాస్త్రిగారిమృతిఁ దీఱనిదుఃఖము నొన్న వెంకటే
శ్వరునకు, నైన దుఃఖపడి సల్పున దెద్దియులేదు, తద్యశ
స్కరుఁడు నెలుంగనుండఁడది, కావున నొక్క టెయేమ్నయెక్టి ముం
దరిపనిఁజూచుఁగాక, కవితాస్ఫురణంబును జేయుఁగా కిలన్,

చం॥ తిరుపతి సేయఁగాదు తనదీప్తి, స్వభావజ, మట్లుగాన భా
స్వరుఁడయి యెప్పటట్ల తనధాతుశ్రీలఁ బుత్రులబోలెఁ జూచుచున్
దరిసెనమిచ్చు చెల్లరకుఁ దద్దమహత్త్వముతోడ వెంకటే
శ్వరతను సార్థకంబఁటచి శాశ్వతకీర్తిఁ భజించుఁగావుతన్,

చం॥ స్మృతివిస్మృతి వీడఁ డాతఁ డదిసిద్ధమ యొందును గూడియేగుటన్,
ధృతియుతు లెట్టివానియెడఁ దెంపువహింతురు కావునన్ సర
స్వతి పురుషావతారమన భాసిలు వేంకటశాస్త్రి ప్రాక్తన
స్థితిని వ్యజింపకుండ జగతిం జరియించునుగాక నిచ్చలున్,

క॥ తిరుపతి స్వర్గమునందున స్థిరముగవర్తించుఁగాక దివిజులవోలెన్,
ధర వెంకటేశ్వరుఁడు తాఁ బరిపూర్ణాయుష్కుఁడగుచు భాసిలుఁగాతన్,

విధేయుఁడు,

జానపాటి పట్టాభిరామశాస్త్రి.



నాగరఖండము

ద్వితీయాశ్వాసము

కం॥ శ్రుతదధిపయః ప్రవాహప్లుతబహువిధ మధురభక్ష్యభోజ్యసమాఖ్యా
యితభూమిదివిజవరశతసతతసమాయుక్తనైజసత్ప్రాసాదా!

వ॥ అవధరింపు, మపుడు "భవదుదాహృతంబులగు సర్వతీర్థంబులును హాటకేశ్వరంబునఁ గలసియునికి యత్యాశ్చర్యంబు గలిగించెడు, నామమువలనను స్థానమువలనను బ్రభావమువలనను దత్తీర్థంబులు పావనాత్రంబులయి తత్క్షేత్రంబున నున్నవో" యని శౌనకాదిమహర్షులు ప్రశ్నించుటయు నిఖిలపురాణవ్యాఖ్యాన వైఖరీసమేతుండైన సూతుండిట్లనియె, ౨

తే॥ "మూఁడునరకోట్లతీర్థము లరుగుడివచ్చి హాటకేశ్వరమంతయు వ్యాప్తమయ్యె
వానినన్నింటిఁ గీర్తింప వశముగాదు వర్షశతమునకైన మహర్షులార! 3

ఆ॥ ప్రథమకల్పమందు స్వాయంభువాఖ్యుఁడౌ మనువునంతరమున మౌనులార!
యఖిలతీర్థములును హాటకేశక్షేత్ర మాశ్రయించియుండె నరుగుదెంచి, ౪

కం॥ బహుకాలము సనియుండుట బహుతీర్థము లాలయములు పాడువడెంగా,
మహామాహాత్మ్యములై ప్రకృతము వహియించు నవి వానివినుఁడు వక్కాణింతుఁ, ౫

సీ॥ యత్పరిశుద్ధ వార్యవగాహనక్రియ యఘౌఘజలదాళి కారుగాలి
యత్తీరవిలసిత విత్తప్రదానంబు కల్మషాటవులకుఁ గారుచిచ్చు
యత్రత్య శుద్ధపయస్స్పర్శనము సేతఁ గలుషాచలములకుం గులిశధార
యత్పుణ్యతమ నిర్మలాకృతిధ్యానంబు సంహస్తసంబుల కరుణిపాదుపు
వేనివిని నమాత్ర విలయించుఁ బాపముల్ వానిఁ దెలిసినంతవట్టు మీకుఁ
జెప్పనున్నవాఁడఁ జెవులు మఱొక్కచోఁ బెట్టకుండ వినుఁడు పృథ్వీసురులు!

—* షడక్షరిమంత్ర మాహాత్మ్యము-సిద్ధేశ్వర మాహాత్మ్యము *—

ఆ॥ ఇత్తెఱంగున గాను నెల్లతీర్థములును వచ్చి చేయుటయు నివాస మచట
హాటకేశ్వరంబ యన్నింటికంటెను ఖ్యాతి గాంచనయ్యె భూతలమున,

తే॥ శంసితవ్రతులౌ మునుల్ చాలదవ్వునుండి యరుదెంచి రచ్చోటనుండుటకును,
వృద్ధులైనట్టిభూపతు ల్వేడ్కవచ్చి రీమహాక్షేత్రమునఁ దపం బాచరింప, ౮
ఆ॥ అట్లు లింగధారులైనట్టిజనులు జితేంద్రియులును సరవి నేగుదెంచి
రఖిలతీర్థములకు నాశ్రయంబైన యీక్షేత్రమునకుఁ గార్యసిద్ధిఁగోరి, ౯
తే॥ ఇచట సిద్ధేశ్వరంబన నెసఁగునట్టి లింగమొండున్న యది భూనిలింపులార!
సర్వసిద్ధిప్రదంబది జనములకును, గాన నరుదెంతురట సిద్ధికాంక్షనరులు, ౧౦
శా॥ సర్వవ్యాపి సదాశివుండు భవుఁడున్ శంభుండు సాంబుండునౌ
శర్వుం డుర్వర హాటకేశ్వరసమాఖ్యం బొల్చుక్షేత్రంబునం
దుర్వీదేవతలార! లింగమయుఁడై యొప్పారె స్మర్తృకుల్
సర్వ ల్కార్యముచక్కఁజేసికొని స్వేచ్ఛంబోవఁదా మిండ్లకున్, ౧౧
కం॥ సిద్ధునిపూజలవడయుట సిద్ధేశ్వరుఁడనఁగ వెలసె శివుఁడచ్చోటన్,
సిద్ధునకు వరములొసఁగుట సిద్ధపతిం దలఁచి యచటనే నివసించెన్, ౧౨
శా॥ ఎవ్వాఁ డవ్విభు భక్తిపూర్వకముగా నీక్షింపఁగాఁ గల్గునో
యెవ్వాఁడాదృతి సంస్పృశించు శుచియై యింద్రాది సంసేవ్యుఁగా
నవ్వాఁ డొందును దుర్లభార్థములనే, నచ్చోటఁ బెక్కండ్రను
న్నవ్విశ్వాత్మకు ముట్టి మ్రొక్కి కనిసర్వాభీష్టముల్గాంచరే, ౧౩
తే॥ దక్షిణామూర్తిసన్నిధిం దత్త్వదక్షరాత్మకం బగు మంత్రంబు నధికనిష్ఠ
జపముసల్పినవానికి సంప్రవృద్ధమగుఁజుడీ యాయువో ద్విజన్మాగ్ర్యులార! ౧౪
తే॥ ఎన్నిసారులు జపియింప నన్నిదినము లాయువభివృద్ధి నొందెడు నాతనికిని,
లేదుసందేహమిద్దాన లేశమేని" యనివచించుటయును శౌనకాదులనిరి, ౧౫
ఆ॥ "అగ్గలంపుఁజిత్రమగుచున్నయది మది కార్య! యుష్మదుక్తి యాలకింపఁ,
బెరుఁగునొక్క మఱియు నరులకు నాయుష్యముజుఁడోసంగుదాని కధికముగను"
వ॥ అనినవినిసూతుండిట్లనియె, ౧౬
కం॥ "ఈవిషయమునందున నొకత్మొవిబుధుఁడు చెప్పునట్టి సమయములోనన్
నేవినియుండినయది మీతో వక్కాణింతువినుఁడు దురితవిదూరుల్! ౧౭
ఉ॥ మున్నొకనాఁడు నేను బితముందరనుండఁగ వత్సవాని య
స్మన్నిలయంబుఁగూర్చి కడుఁజక్కనిమౌని ద్వితీయుఁడైన యా

కన్నులవిల్తుఁడో యన వికర్తన సుప్రభ నేగుదెంచఁగన్
గన్న నమస్కరించి తగుగౌరవ మొప్పఁగ నర్ఘ్యమిచ్చియున్ ౧౯

ఆ॥ మూరుచుండి శ్రమముదీరిచికొన్న పై "స్వాగతంబునీకు క్ష్మాసురాగ్ర్య!
యెచటినుండిరాక, యేమాజ్ఞ, యే నేమియొనరుపంగవలె యథోచితంబు" ౨౦

వ॥ అనియిట్లు నాతండ్రి ప్రశ్నించుటయు వత్సాభిధానుండగు నమ్మహాత్ముండు, ౨౧

క॥ "నీతావున నోసూతా! చాతుర్మాస్యవ్రతంబు సలుపుటకై మ
చ్చేతమునఁ దలఁపుగలిగెను, జేతువెశుశ్రూష యట్లుచేసెడిరొడలన్" ౨౨

వ॥ అనినవిని యస్మజ్జనకుండగు రోమహర్షణుండు మఱియునిట్లనియె ౨౩

ఆ॥ "అవిధంబ యుష్మదాదేశమును శిరసావహింతునే నసంశయముగ,
గడు ననుగ్రహింపఁబడితిని మీచేత, నైతి ధన్యుఁడం ద్వదాగమున" ౨౪

తే॥ అట్లువారువచ్చి నను గాంచి "యాచరింపు వత్స! వత్సునికు శుశ్రూష ప్రీత్యహంబు"
ననుడు వినయంబుతోడనే ననుదినంబు నతని పను లెల్ల సలుపుచు నటవసింప ౨౫

సీ॥ ఒకనాఁడు కీర్తించు నుత్తమప్రాచీన రాజర్షి గణముల రమ్యకథల,
నొకనాఁడు వాక్రుచ్చు నుశ్కలీంద్రయినట్టి దేవాసురుల యాజితీరులెల్ల,
నొకనాఁడు వచియించు నున్నతతములౌ బహుమహీధరముల ప్రాభవంబు,
నొకనాఁడు నుడువు నోపికతోడఁ గూర్చుండి ద్వీపాంతరీయ సుస్థితిగతులను,
నట్లు తానుగనిన యాయావిశేషము ల్చిత్రచిత్రగతులఁ జెప్పుకొనుచు
శర్వరులనయింప సంతోషయుతుఁడనై యబ్బపడుచు నిట్టులంటి నొకటి, ౨౬

క॥ "భగవానుఁడ! నీదేహం బగు సుకుమారంబు, ప్రథమవయసున నీ
వగుపడెదు, యుష్మదుక్తములగునవి ద్వీపాంతరములయందలి గాథల్, ౨౭

ఆ॥ సహసముద్రమైన క్ష్మాచక్రమంతయు నెట్లుచూచితయ్య యింతలోన,
నీవు నుడువు ద్వీపనీరధిగిరులగమ్యములు మనను చేతనైనఁ బ్రిజము, ౨౮

క॥ శ్రద్ధేయవచస్కుని యశ్రద్ధేయంబైన యుక్తిసంశ్రవణముచే
వృద్ధిని బొందెఁ గుతూహలమిద్ధయశా! దాన సత్య మెఱిఁగింపఁగదే, ౨౯

పంచచామరము॥ తపఃపరాక్రమంబో, మంత్రతంత్రజప్రభావమో,
ఉపాత్తదేవతావరంబో, యోషధీమహత్తయో,
తపోధనాగణీ? సమస్తధాత్రి యెట్లుచూచితో,
విపాపమైనదాని నాకు విస్తరించి చెప్పుమా" ౩౦

వ॥ పదపడి యమ్మునిశార్దూలుండు నన్ను నాతో నిట్లనియె" నీవు వాస్తవంబుగ్రహియించి, ...ద్యాది మంత్రప్రభావబాహ్యంబు నిత్యంబుఁ ద్రికాలంబులయందు పడతురమితంబు శివమంత్రంబు శివసన్నిధిని జపియింతు, నిదియకతంబున నా కీయావనంబు సుస్థిరంబైనిలిచె, నతీతానాగతజ్ఞానంబును సుఖజీవనంబును దద్ధేతుకంబుల్, నానేక సహస్రసంవత్సరంబులు గతించినను బ్రథమవయస్సు ప్రాప్తంబైయుండెడు, శంకరానుగ్రహంబున నే నెట్లుసిద్ధిం బొందితినో యదియుంతయు విస్తరించి నీకుం జెప్పెద విను" మని మఱియు నిట్లనియె, 3౧

ఉ॥ "మేనక యన్ వరాప్సరస మేదినికిన్ మధుమాసమందునన్
దానరుదెంచి లీలమెయిఁ దత్తదరణ్యములన్ భ్రమించు చ
మ్లానమనోహర ద్రుమగణాన్వితమున్ భృశమత్తకోకిల
ధ్వానము నైన కామ్యకము దాపుననుండిన యొక్కప్రోవెనిన్, 3౨

సీ॥ ప్రత్యహస్వాధ్యాయ పఠనవ్రతాసక్తి సముపార్జితాత్యంత సాంద్రిమాఖుఁడు
ఫలపర్ణభక్షణ పరిధమానగురుత పోధ్వస్తసమస్త పాతకచయుండు
నవ్యాజభక్తిసమర్చ్య మాణగిరీశ విష్ణ్వాది దేవతావిగ్రహుండు
నిమ్నగాతీరస్థనిర్మానుష్యప్రదేశాత్మమాత్రసహాయ హర్షితుండు
దేవరాతనామధేయుండు గనుచుండఁ గట్టుపుట్టమొలిచి ఘర్మబాధ
జలకమాడుటయును స్ఖలియించె రేతస్సు తన్మునీశ్వరునకుఁ దత్క్షణంబ, 33

ఆ॥ ఇంతలోన నొక్కయేణి పిపాసార్త యగుచుదెంచి యచటికమ్మునీంద్రు
నింద్రియంబుతోడ నేకీభవించిన జీవనంబుద్రావె దైవికముగ, 3౪

కం॥ పిమ్మట నమ్మునిఘనవీర్యమ్ము ప్రభావమ్మువలన నది నరసంబం
ధమ్మగు గర్భముదాల్చి క్రమమ్ముగఁ బ్రసవించె దశమమాసమునంగన్, 3౫

చం॥ కని సకలాంగసుందరిని గంజదళేక్షణ నొక్కకన్నియన్
మునివరు పావనాశ్రమమునందర డించి యథేచ్ఛమై నెటో
చనుడు స్వవీర్యజాతయని జ్ఞానబలంబున గుర్తెఱింగితాఁ
బెనిచె గ్రహించి వచ్చి శువుఁ బేరుచు నతండు నిహోటజంబునన్, 3౬

కం॥ కృతకౌతుకమంగళుఁడై ప్రతిదినమును దాన తెచ్చి పక్వఫలంబుల్
సుతకుందినిపించుచుముని బ్రతికించెన్ పుణ్యలబాటిఁ బడకుండంగన్ 3౭

ఉ॥ అక్కడనుండి యాబుడుత యాఖ్య మృగావతినాఁగ ఖ్యాతయై
చక్కఁగ శుక్లపక్షగతచంద్రికలీల బుడడించి రోజుఁ బెం
పెక్కుచునుండ నొక్కపరి నెందునిమిత్తమొ యేగినాఁడ నే
నక్కడనక్కడం దిరుగు చమ్మునికల్లెకు రౌమహర్షణీ! ౩౮

॥ కనుఁగొనినాఁడ లేడినగకన్నులదానిని, దక్షిణంబునన్
బిజునంపతాఁకులకు మానస మర్పణచేసినాఁడ, నో
టు నేరొ చెప్ప మునియాత్మజయంచు నెఱింగినాఁడ, నా
కనుగుణయౌ సవర్ణయయినందున నంచుఁ దలంచినాఁడ నేన్. ౩౯

వ॥ అట్లు తలంచి యమ్మునిగృహంబునకరిగి ౪౦

ఉ॥ "నీదుకుమారి నాకొసఁగ నేను స్వభార్యఁగఁ జేసికొందు నా
చ్ఛాదనభోజనప్రముఖసర్వవిధానములందుఁ గూడ నా
మాదిరిఁ జూచుకొందు" నని మాటికి యాచనఁ జేసినాఁడ, నా
మీఁదటఁ దన్మునీశ్వరుఁడు మేకొనినాఁడు స్వపుత్రినీయఁగన్,

కం॥ భగదైవతనక్షత్రము తగియుండ వివాహమునకుఁ దత్క్షణమున నే ౪౧
మగనిఁగఁ జేసెను నన్నుఁ దన్ముగ నేత్రోరు విధియుతముగ మిక్కిలిప్రీతిన్ ౪౨

చ॥ తదుపరి కొన్నినాళులకుఁ దత్సుకవక్త్రి సఖీజనంబుతోఁ
గదలి సమీపమందుఁ గల కాన ఫలంబులఁ దెత్తుమంచు న
మ్ముదమున నేగి తీవియల మొత్తము చేతఁ గరంబు ఛత్రమౌ
నదటవి గడ్డిక్రింద మెయి దాఁచి పరుండిన పాము నెత్తి పెన్ ౪౩

ఆ॥ కాలు వెట్టుటయును గఱచె నయ్యది పట్టి, పడియెఁ బుడమిపైనఁ బడఁతిమిన్న,
విషము నెత్తికెక్కి విడిచెను ప్రాణము లక్షణంబ మునితనయ! వింటె, ౪౪

చ॥ పదపడి తత్సఖీజనము పర్వున నేడ్చుచువచ్చి తత్స్థితిన్
విదితము సేయనాకుఁ గడు వేగమ యచ్చటికేగి నేలపైఁ
గదలక కొయ్యమాదిరిగఁ గన్పడు మత్ప్రియఁ గాంచి యెంతయున్
సదయముగన్ విలాపమును సల్పితి దీనముఖుండనై వెసన్, ౪౫

తే॥ "ఓ మన్మనఃప్రాణసమయుని! మధురవాణి! పద్మపత్రవిశాలాక్షి! భాసురాంగి!
యుపగతప్రాణయైతివే నేఁడకట! యెట్లు పడఁతి నెడఁబాసి పుడమిపై బ్రతుకఁగలను,

ఆ॥ ఏను దీనితోడ నేగెదఁ బరలోకమునకు నిపుడ ప్రాణములఁ ద్యజించి,
మగువలేనియట్టి మనుగడ కింఫలం, బింతిలేనియింట నేమిసుఖము, ౪౭

సీ॥ తనయంతవారలౌ తనుజు లెల్లభరంబు నూని విధేయులై యుండ్రు గాక,
మనుమలు మనుమరాండ్రును నిల్లునిండి యెప్పుడుఁగూడ ముద్దుచూపుదురుగాక,
కోడండ్రు తనమాటకును మాఱునుడువక పెద్దయుభక్తిఁ జూపెదరుగాక,
దాసదాసీప్రజ తనయాజ్ఞలోనుండి సకలోపచారము ల్సలుపుఁగాక,
యఖిలమును సమృద్ధమైయుండి లోపంబు లేవిధమున లేకపోవుఁగాక
భార్యలేనివానిబ్రదుకు నిరర్థకం, బదియశోభ యింటికంతటికిని, ౪౮

సీ॥ ఆకర్ణదీర్ఘములైన చెల్వౌమిటారెడి కనుదోయిగల వధూజనలలామ
నాతిసూక్ష్మస్థూలమైనయంగంబుచే శ్రీ కాంతఁబురుడించు సింహమధ్య
శుకశారికాపికస్తోమంబులకుఁగూడ మాటలు నేర్పెడి మధురవాణి
గురుజఘనశ్రోణికుచభరానతదేహయష్టితోఁ జెలువొందు నలసగమన
యాకధూటి నగుడజీవింపకున్నచో నేను మడియఁగలను నిశ్చయముగ”
యనుచునిటు విలాపమాచరించుచునుండ నేడ్చు చెరుగుదెంచి చెల్లెహితులు, ౪౯

ఆ॥ ఏడ్చియేడ్చియట్లు లేను నెచ్చెలులతోఁ బెద్ద చితియొకండు పేర్చి సరిగఁ
జేతులారనటఁ జేర్చిమృత్ప్రియకాంత నిప్పువెట్టినాఁడ నేను స్వయము, ౫౦

ఉ॥ అంతట మోహవార్ధిఁబడి “హా ప్రియా! హా ప్రియా!” యంచు నేడ్చుచ
త్యంతము ప్రస్ఖలత్పదుఁడనౌచును స్నేహితు లస్మదాలయ
ప్రాంతముఁ జేర్చిరల్లన, నిశాంతమునందున లేచి క్రమ్మఱన్
గాంతనుఁ జీతికొంచు నదె కానఁగుటెంచి రయంబయేగితిన్, ౫౧

ఆ॥ ఏగి కామవశత నెంత యూవెత్తియైన దుఃఖభరముతోడఁ దోఁపకెదియు
నటునిటున్ భ్రమించు చజనమౌనటవిని సలిపితిని విలాపములను బెక్కు, ౫౨

క॥ “ఎటుపోయితె నిర్జనమగునటవిని ననుఁబాసి యంబుజాయతనేత్రా!
యొంటజముకరుణ నెనీఁకఁ, గటకటఁ బడ నేలయరిగి కడునిర్దయతన్, ౫౩

ఆ॥ మనిశిధిని శాఁ దినకరస్పర్శనము నమఁ జేసి స్వాభము సద్యజించి
యొనరుపంగఁబడె నిరుత్సాహుఁడుగ విధిచేత నేనువోలె నాతిమిన్న! ౫౪

తే॥ రక్తమండలుఁడైన యారవియును నేగుదెంచుచున్నాఁడు సూక్ష్మాకృతినిభజించి

...గాంబోలు నీకనిరాక, ౫౫

...వ్యసంతాపకరుండయ్యె బహుళముగను,

...జేసె, నీకనెట్లువహింతు జీవితంబు, ౫౬

కంజముఖీ స్తనతుల్యకుంభసం

బ్రశ్న మొనర్చెద వేగ నేగి నే

పరిశుద్ధచరిత్రి మదీయపత్ని యా

...ందయినం గన్పడునంచు వచించునేమొ తాఁ" ౫౭

...విలపించుచు వనజాస్త్రవ్యాకులితుండ వనజాస్త్రమరీ

త్రితతనుండనునై ఘనతరమోహాబ్ధిఁబడితిఁ గడకుఁ గుమారా! ౫౮

...శాస్త్రములంబఠించితిఁ, నామ్నాయంబు సాంతంబు న

...ప్రజ్ఞను నభ్యసించితిని, శుద్ధోర్వీసుపర్వాగ్రసం

తానంబైతిని, మోహవార్ధిఁబడితిం, దత్కాననంబందునఁ

నేనీక్షింపఁగఁగల్గినట్టి ప్రతిప్రాణిన్ స్థాణుఁ బ్రశ్నించితిన్, ౫౯

సీ॥ "బిల్వమా! నీవు మాబిల్వోపమస్తని వని భ్రమియించుచోఁ గనినఁ జెపుమ,

గుడపుష్పమా! భవత్కుసుమపాండుకపోల మత్పత్ని నినుజూడ మదికివచ్చె,

చాంపేయ! త్వత్పుష్పసదృశాంగి నాభార్య యిటఁగియుండినఁ జెప్పుమీ రయంబు,

యనటి! నీవైన నాయతివ నీక్షింపవే త్వత్స్తంభసదృశము ల్గానితొడలు,

మేదినీజములార! నామీఁద వట్టుఁబెట్టుకొని చెప్పుచున్నాఁడ గట్టిగాను,

నాదుప్రియసఖి యీలక్షణములుగలది, కాంచియుండినఁ జెప్పుఁడీ కరుణయుంచి,

కం॥ త్వద్దంతముసలములతో నుద్ధియగున్ దాని యూరుయుగళము కరి! యా

మద్దయిత గానఁబడుచో నిద్ధీనుఁడనును వచింపుమీ కేళీధుర్, ౬౧

...కనుగొనియున్నచో నావధూటిఁ, జెప్పు మయ్యది నీకు సుశ్రేయమగును,

...డున నుద్ధైయుండుఁజుమ్ము సరసిజాననవాతెఱ జంబుకంబ! ౬౨

...హా మృగశాబక! నాహితురాలిని గనుంగొనవుకద నీవున్,

...ంచెదు నయ్యది నీ హరువౌ కజ్జలాక్త నేత్రంబులతో, ౬౩

...నట్టి పసిపక్షి మెకములే యగును నాస్తవమునకైన నేమి,

...యొక్కక్షణము రమింప వీరనమునందు వీనిభాగ్యమేమొ, ౬౪

...ముమందరన్నిలిచి ప్రీతి మయూరము కామవృద్ధికై

గొండ్లియొనర్చుచున్నయది గొప్పకిలాపమువిప్పి మెప్పుగన్

బెండ్లము నాశ్రయించుకొని పేర్మివసించెదు రాజహంస, నా

పెండ్లమునొద్ద నింకనిది పేశలయానము నేర్వఁగావలెన్, ౬౫

మత్తకోకిల॥ ఒక్కజక్కవయే సుధన్య
ప్రక్కనొక్కపుడేని స్వప్రియా
జక్కనైవినవచ్చు నొక్కటి శబ్దమో
కక్కలధ్వనికోకిలంబుదొ యస్మదంగనదో

కం॥ ననుఁగని పరుగిడుచున్నది వనమున నీమృగము, దానివల్ల
నిని వెంబడించుచున్నది, వెనుకమదంగనయు నిల్లెవెనుకొను.

కం॥ అనురక్తి ముందటికిలలిఁ జనుదెంచుచునున్న యట్టి స్వప్రియకాంతిఁ
దనకరమున నీకరి స్పర్శన మొనరించె నస్మదబల స్మరణమునకు రాజా,

సీ॥ ఏనరుదెంచుచో నెదురేగుదెంచెడి నీమహాభక్తిదా నేమియయ్యె,
నిరతాస్మదీయసాన్నిధ్యసంస్థితిచేత నెసఁగునీపరితుష్టి యెచటఁ డాఁగె,
నన్నపానాదుల నమరుచుపట్టు నాయెడలఁ జూపెడి ప్రేమ యెందుఁబోయె,
నాయాసమంది నేనరుదెంచునపుడు నీయెడఁదఁగల్గెడిదయ యెటులఁజనియె,
నెటులఁజనకున్నఁ గుయివెట్టు నిట్టినీవు నన్నుఁగని యేలమాటాడకున్నదాన,
వక్కటా మృగశాబాక్షి! హాటకాంగి! యీవనిఁ భ్రమియించు నన్నేలకనవు,

ఆ॥ ఇట్టు ప్రలాపము లనేకం జేయుచుండంగ నరుగుదెంచి రస్మదాప్తజనులు
విజనమధురమ్ములైన విపినంబులన్నియు వెదకివెదకి నెనుమెదలుకడకు, ౭౦

ఆ॥ అరుగుదెంచి యస్మదాప్తజనంబట్టు పరుషతరములైన భాషణముల
భర్త్సనంబొనర్చి పరిపరివిధముల బిట్టుశోకగించి యిట్టులనిరి, ౭౧

కం॥ “ చీ మూర్ఖ! యెవ్వఁగూడని యీమానవతి కుఱఁగూర్చి యేమేడ్చెదురా,
యీమాడ్కి నెవ్వరేఁగని తామేడ్చుచునున్నవారు తక్కటిప్రజలున్, ౭౨

ఉ॥ మీరును మేము నన్యులును మేదినిబుట్టుచునుందు, మట్టులే
చేరుచునుందు మంతమునికెంతయు, నేటికిఁ జింతయింతకున్,
దార యదృష్టలబ్ధయది, తానటయయ్యె నదృష్ట, మీవుఁజే
కూరఁగఁబోదయుద్ధ సహకారవునీవును దాని కెన్నఁడున్,

కం॥ చిరసహవాసము ధరఁజేసెద దొక్కరి కొకరితోడఁ, గొనకాత్మకశే
బరమునకుఁ గూడఁగలుగ, దితరమనుజులతోడియునికి తానెటుపొసఁగు

కం॥ మృతనష్టంబులఁగూరిచి వెతపడియెడువాఁడు పరల వెతలేపడుచున్,
మతిహీనులకు ననర్థ ద్వితయమువాటిలు, నిఁకేమి తెలుపఁగ వలయున్”

వ॥ అనియిట్లు సంబోధించి దారుణంబగు నవ్వనంబునుండి తోడ్కొనిపోయి
నను గృహంబునకుఁ జేర్పుటయును ప్రియానుస్మరించుచు నత్యంతశోకపారిప్లుతుండనై ౭౩

...ములవారు.

...ఘవేంద్రరావు బహద్దూర్,

జాగీరుదారుగారు, నవాబుపేట.

...కుళరావు దేశముఖుగారు, యాడవరం.

(తెనాలి రామదండు కార్యాలయ ప్రచురణము.)

...సైదోడులు వంగరాష్ట్రమున నెమ్మిన్ మాతృదేశైక దీ
క్షా సంకల్పమునన్ నిరంకుశసముత్సాహంబునన్ దాస్యవి
న్యాసన్యాసమొనర్చు వార్తలు దిగంతక్రాంతమై ప్రోయు ఛీ
ఛీ సిగ్గేటికి లేదొ, యాంధ్రయువకోజ్జీవంబు నిర్జీవమో॥

మ॥ “తతి గాంధీయుగమేగుదెంచె నిక నేతద్భారతీయ స్వరా
జ్యరథం బాతని సారధిత్వమున వేసాగింపు”డంచున్ జగ
ద్గురుడేగెన్ దివి లోకమాన్యుడకటా యుద్ఘోషించె తూర్యధ్వనుల్,
ఉరుతద్దివ్యరథంబు లాగుటకు రండో భారతీయప్రజల్ !

మ॥ తరణోపాయము భారతీయులక ... ద్భారతీయ స్వరా
జ్యరథంబూనుటగా కితఃపరము లేదా బాలగోపాల మం
డలికిన్ కార్యధురంధరత్వము తగున్ దచ్చక్రసంఘట్టన
త్వరకున్ జచ్చిన నిల్చినన్ గలదు జీవన్ముక్తి భక్తాళికిన్॥

మ॥ ఒక పాంచాలిని రచ్చకీడ్చిన దురుద్యోగంబుకై పుత్రమి
త్రకళత్రంబులతోడ మున్ భరతవీరశ్రేష్ఠు లీ మాతృభూ
మికిఁ బ్రాణంబులు ధారవోసిరఁట, బల్మిన్నేఁడు పాంచాల క
న్యకలేనూర్గుర రచ్చకీడ్చి యభిమానంబూడ్చినన్ సైతురే॥

పత్రికాధిపతి జాన

ఇదియొకమాసపత్రిక, ఇందు గ్రాంథి
లును, విమర్శనములును, విద్యావిషయిక మతవిష
ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలికవ్యాసములవలనం గం
దారులకు సం॥రం 2-3 అపూర్వగ్రంథము లలవడును. చం

మా కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకి

1 అశ్వియాచార్యవిజయము ...
2 కరిణీశోద్ధారిణి (పూరెవీరభద్రకవి) ...
3 వాసంతికా పరిణయము } ఇవి రెండు నాటకములు.
4 కంసవధము
5 చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)
6 విరూపాక్షపీఠగురుపరంపర ... ...
7 నీతిగీతులు (సుమతి శతకమునకు సంస్కృతము) ...
8 విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము ...
9 విగ్రహారాధనఖండనఖండనము ... ...
10 చిత్తూరిజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి) ...
11 సంగదోషము 0-3-0
12 వీరభాగవతము (ముదిగొండవీరభద్రకవి 1-4-0
13 పుళిందావివాహము (పత్రికాధిపతి) 0-4-0
14 గురిగింజ, వత్సలనీతిశతకము, వ్యాస ...సనము, పిష్ట పేషణము... 0-4-0
15 శివానందలహరి (తంగెడ రామకృష్ణ...) 0-4-0
16 లక్ష్మీవిలాసము (రాయసము వెంకటపతి) 0-4-0
17 నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము) ... 0-3-0
18 పశ్యాంపుశ్యాం ,, ... 0-2-0
19 పశ్యశబ్దవిచారము ,, ... 0-2-0
20 పురశ్చరణము ,, ... 0-2-0
21 శంతనురాజచరిత్ర. 0-14-0
22 రజస్వలావివాహఖండనము 0-8-0
23 వర్ణవ్యవస్థ. 0-4-0
24 స్వర్ణకారవ్యవహారము 1-8-0
25 శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము. 0-10-0
26 తిరుపతి వెంకటేశ్వరతత్త్వము 0-[illegible]-0
27 మూలసంహిత-ఆంధ్రము ... 2-0-0

అభినవసరస్వతీ కార్యస్థానము
... పిడుగురాళ్ళ పోష్టు, ... టూరుజి...